తాను కుదుపుకు గురయితే తప్ప, కుదుపు తిన్న జీవితంమీద సానుభూతి కుదర దేమో!



మూర్తి టైము చూసేడు.

ఏడు అయిదు నిమిషాలు.

అంటే తను బస్టాండుకొచ్చి అయిదు నిమిషాలయింది.

ఏడు గంటలకి రావల్సిన బస్సు ఇంకా రాలేదు.

తెల్లారిందో లేదో అప్పుడే ఉక్కబెట్టేస్తోంది. ఎండ చూస్తే తీక్షణంగా వుంది.

సరైన బస్టాండు లేదు. వున్న ఆమాత్రం నీడలో కిక్కిర్సిన జనం. చెమట్లు కక్కుతూ జనం. స్టాండులో జనం పెరగడమేగాని సిటీబస్సులు రావడంలేదు. వచ్చినవి ఆగడం లేదు. ఆగినవి చాలడం లేదు.

అయితే, మూర్తికి సిటీ బస్సు ఎక్కే ఇబ్బంది లేదు. సిటీబస్సు బాధలు పడలేక కంపెనీ బస్సుపాస్ తీసుకున్నాడు. లెక్కలు వేస్తే డ్యూటీ కెళ్ళిరాడానికయ్యే ఖర్చు కంపెనీ బస్సుకన్నా సిటిబస్సే చీపు! కాని




సుఖంగ! సిటీబస్ ఫీట్స్ ఏమీ దీని కుండవుకదా. హాయిగా కూర్చొని పోవచ్చు.

సిగరెట్లకి నెలకి వందకిపైగా తగలెయ్యగా లేంది– ఓ పని. ఇరవై డిఫరెన్సుకి కక్కుర్తిపడిపోయి సిటీ బస్సు కష్టాలు కొని తెచ్చుకోమని ఎవడు చెప్పేడు?

ఏడు నిమిషాలైనా ఇంకా రాలేదు కంపెనీ బస్సు

ఇది కూడా సిటీ బస్సులా ఏడిపిస్తే ఇంకేం సుఖం?

మూర్తి అసహనంగా వున్నచోటనే కదిలేడు.

విసుగు, చికాకు ప్రవేశించాయి అతనిలో.

అలాంటప్పుడు అసంకల్పితంగా జేబులోకి చేయి వెళ్ళిపోతుంది, సిగరెట్ పెట్టె తీస్తుంది.

సిగరెట్ పెట్టె పైకి వచ్చింది. పెదాల పైకి వెళ్ళింది.

కావల్సిందిక అగ్గిపెట్టె.

అగ్గిపెట్టె ఎప్పుడూ వుండే జేబులోకి చేయి వెళ్ళింది.

లేదక్కడ!

దాంతో. రెండు చేతులూ చకచకా. గబగబా అన్ని పోకిట్స్ (తనవి) తీవ్రంగా గాలించేసేయి. ప్యాంట్ పోకెట్‌లో కర్చీఫ్ మధ్యదాగుండిపోయిన అగ్గిపెట్టె బుడంకాయ దొరికిపోయింది. మూర్తి కలవరం తగ్గింది.

అగ్గిపెట్టె తెరిచేడు.

అందులో పుల్లలు లేవు!

అంతే! అది నేలకేసి కొట్టబడింది. బూటు కాలు క్రింద ఆక్రందన చేస్తూ నలిగి పిప్పయిపోయింది.

అగ్గిపెట్టె చాలా చిన్న వస్తువు. చాలా తక్కువ ఖరీదు. అంచేతనేమో అంతగా నెగ్లక్టు చేయడం

నెగ్లక్టు చేస్తున్నాడా తను! లేదే! కొనేటప్పుడు నిండుగా పుల్లలతో వున్నదే వుంటుంది. కాని సమయానికి పెట్టె దొరకక్క, పుల్లదొరకక్క. దొరికితే వెలగకో.... శత విధాల ఏడిపిస్తుంది.

రోజుకి రెండు. రెండున్నర సిగరెట్ పెట్టెలవుతాయని తెలుస్తుంది మూర్తికి.

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్ & బాల్ పెన్నులు
REGD. No. 143646
అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారుచేయబడుచున్నవి.
అశోకా పెన్ వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)

పవిత్ర రుద్రాక్ష
1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపు పచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించె శ్రేష్ఠ మైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.
Shree Jagdamba Bhawan
(A. J) SONEPAT-131001.




దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం
దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యంపొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరి బీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు అపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
టాడిపేట, గుంటూరు.A.P.
3/1

కాని అదే లెక్క అగ్గిపెట్టెల విషయంలో తెలీకుంటోంది.

పక్కనేవున్న కిళ్ళీబడ్డీ దగ్గరికెళ్ళేడు. ఒక పక్క బస్సు వచ్చేస్తుందేమోనని గమనిస్తునే వున్నాడు. అగ్గిపెట్టెకి 15 పైసలు ఇచ్చేడు బడ్డీవాడు పైసలు తీసుకొని అగ్గిపెట్టె ఇచ్చేటప్పటికి ఎలాగైనా అరసెకను. అగ్గిపెట్టె సీలువిప్పి పెట్టె తెరిచి, పుల్లతీసి వెలిగించడం ఎలాగైనా అదో అరసెకను. రెండు అరసెకన్ల ఆలస్యం భరించలేని సిగరెట్ గభాల్న వంగి అక్కడున్న అగ్గితాడుని ముద్దు పెట్టుకుంది. ఆనందంతో సిగరెట్ ముఖం ఎర్రగా వెలిగిపోయింది

సిగరెట్ రెండు దమ్ములు పీల్చేటప్పటికి 5 7.8..... అంటూ జరిగిపోయిన నిమిషాలన్నీ గిర్రున వెనక్కి తిరిగి టైమిపుడు జస్ట్ 7 గంటలే చూపిస్తున్నట్లు స్టాండు కిపుడే ఫ్రెష్‌గా వచ్చినట్టు అనిపించింది మూర్తికి. బస్సుకోసం మరో గంటైనా వెయిట్ చేయగల శక్తిని సమకూరుస్తున్నట్టుగా వుంచి— పీలుస్తున్న పొగ.

మూర్తి చూపులు ఎదురుగావున్న పెద్ద సైజు పోస్టర్‌మీద పడ్డాయి. సినీతార ఆ పోస్టర్ని పూర్తిగా సొంతం చేసేసుకొని బాగా బలిసివున్న తన గుండెల్ని క్లోజప్‌లో వంగొని మరి చూపిస్తోంది— చూడండంటూ.

చూస్తున్నాడు మూర్తి.

"గుడ్‌మాణింగ్ సార్."

"మూర్తి చూపులు చెదిరేయి. తారనుంచి 'సార్' వైపు మళ్ళేయి.

'సార్' వారిది తెల్సిన మొఖం, చూసిన విగ్రహం. ఆరడుగుల భారీ విగ్రహం. అంత విగ్రహం వణికిపోతోంది. ఏ కాశ్మీర్‌లోనో 94 సెంటిగ్రేడ్ డిగ్రీల మినిమమ్ టెంపరేచర్‌కి చిక్కుకుపోయినట్టు!

మాసిన తల, మాసిన గడ్డం, మాసిన బనీను. మాసిన లుంగీ.... దీనంగా దిగులుగా కనిపిస్తున్నాడు.

"సార్! వణుకుతో చచ్చిపోతున్నాను సార్. రెండు రూపాయలిప్పించండి. మళ్ళీ మీకిచ్చేస్తాను. ప్లీజ్."

మూర్తికి — అది నటన కాదు, నిజం వణికే అని తెల్సు. వణుకు తగ్గడానికే మందుకోసం డబ్బులు అడుగుతున్నాడని తెల్సు. ఆ వణుకు తగ్గించే మందు.... ఏ మందోకూడా తెల్సు. తెల్సు.

అయితే రెండు రూపాయలు తిరిగి యిచ్చేస్తానన్నాడే—అది వట్టి మాట!

రెండు రూపాయ అడిగిన వాడిదేమీ చిన్న ఉద్యోగంకాదు. రైల్వేగార్డు. బండి కెళ్తే బోల్డు జీతం. బండి కెళ్తే రెండు రూపాయలనేది ఒక వెంట్రుక ముక్క. కాని బండి కెళ్ళడు. డ్యూటీ చేయడు. అతని ఉద్యోగం కంటిన్యూస్ యిర్రెగ్యులర్ ఆబ్సెన్సువల్ల వూడిపోయిందని కూడా విన్నాడు మూర్తి అది విన్నప్పుడు పరమ అసహ్యం కలిగింది గాని ఏమాత్రం సింపతీ కలగలేదు.

ఇప్పుడుకూడా అంతే.

వణుకుతో గిజగిజ లాడిపోయి చచ్చినాసరే— రెండు రూపాయలుమాత్రం వెధవ తాగుడికిఇచ్చేదిలేదు అనుకున్నాడు.

గార్డు పచ్చి తాగుబోతుగా మారిపోవడం ఆశ్చర్యమే మూర్తికి. తనెరిగినంత మటుకూ- మొన్న మొన్నటిదాకా చాలా బుద్ధిమంతుడు. ఏ చెడు అలవాట్లు లేవు. బుధిగా తనపనేదో తను చేసుకోడం. వెళ్తే డ్యూటీకి. వుంటే ఇంటి దగ్గర. స్నేహితులూ, సరదాలూ, షికార్లు.... చాలా తక్కువ. అలాంటిది తాగుడికి ఎలా ఎడిక్టు అయిపోయేడో తన వూహకందని విషయం. పొద్దస్తమానం అదే తాగుడు! తాగుడు! డ్యూటీకి నెలకి పదిరోజులు కూడా వెళ్ళడం కష్టం! వెళ్ళడం కూడా తాగేసి! ఈ పరిస్థితుల్లో ఉద్యోగం వూడక ఏమౌతుంది?

"డబ్బుల్లేవు" అని నిర్మొగమాటంగా అనేశాడు మూర్తి.

"అలాగనేయకండి సార్. చూడండి సార్" అన్నాడు. రెండు లేకుంటే రూపాయి అయినా ఇవ్వండి సార్ అన్నాడు. రూపాయి లేదంటే అర్ధరూపాయికి దిగేడు.

పైసా ఇవ్వదల్చుకోలేదు మూర్తి.

కాళ్ళు పట్టుకోబోతుంటే కంగారుగా పక్కకి తప్పుకున్నాడు. కసిరి. కోపడి ముఖం మరోవేపు తిప్పేశాడు మూర్తి.

అర నిమిషం అయ్యేక —

ఇటు చూస్తే —

నల్గురైదుగురు స్టూడెంటు కుర్రాళ్ళు— వాళ్ళని అడుగుతున్నాడు డబ్బులు!

తనని అడిగేడంటే తెల్సినముఖం అవడంచేత అడిగుంటాడనుకున్నాడుగాని, ఇలా కనిపించిన వాళ్ళందర్నీ చేతులు చాచి అడుక్కునే స్థాయికి దిగజారిపోయేడనుకోలేదు.

స్టూడెంటు కుర్రాళ్ళకికూడా ఈ తాగుబోతు సంగతి తెల్సేవుంటుంది. తనకుమల్లే 'డబ్బులు ఇవ్వం ఫో' అనడంలేదు. అలాని ఇవ్వడం లేదు. ఇస్తామనడంలేదు. వాడిచేత పదే పదే అడిగించుకొని ఆనందిస్తున్నారు. ఏవేవో ప్రశ్నలు వేస్తున్నారు.

గార్డు జవాబులు చెబుతూ— రెండు రూపాయల సంగతి గుర్తుచేస్తున్నాడు.

అదంతా మూర్తికివినబడుతూనేవుంది.

చివరికి స్టూడెంట్సు రెండు కాదు, ఒక రూపాయి యిస్తామన్నారు. ఒకడు పైకి తీసి గాలిలోకూడా ఆడించేడు. కాని రూపాయి కావాలంటే ఒక పని చేయాలన్నారు.

"ఏవిఁటి సార్."

ఎదురుగావున్న పెద్ద సినిమా పోస్టరుని చూపించారు.

ఆ పోస్టరులోసినీతారని చూడమన్నారు "చూశావుకదా, విను. నీవు చేయాల్సిందేవిఁటంటే ఆ సినీతార ఛెస్టుపై రెండు చేతులూ వేసి, పెదాలు ముద్దులాడి వచ్చిన మరుక్షణం ఈ రూపాయి నీదే" అన్నారు.

గార్డు సిగ్గుగా నవ్వేడు. సిగ్గుగా తల దించుకున్నాడు. సిగ్గుగా తల గోక్కున్నాడు. పోస్టర్ కేసి, రూపాయికేసి మార్చి మార్చి చూస్తున్నాడు.

స్టూడెంట్సు ఈలిస్తూ, గొప్ప హుంషారుని ఇస్తున్నారు.

గార్డు పచ్చజెండా వూపుతాడా, లేదా? పరుగున వెళ్ళి ముద్దులాడుతాడా లేదా— అని అక్కడి జనం. మూర్తితోసహా క్యూరియస్‌గా చూస్తున్నారు కుతూహలంగా చూస్తున్నారు.

"ఏవండోయ్! మీ కంపెనీ బస్సు!"

ఎవరో అరిచేరు.

స్టేజ్‌లో ఎవరూ లేరనుకొనివెళ్ళిపోబోతున్న బస్సుని చప్పట్లు చరుస్తూ పరుగెడుతూ మూర్తి ఎక్కేశాడు బస్సు!

బస్సులో కూర్చొని వెనక్కి తిరిగి చూశేడు మూర్తి.

దృశ్యం ఏమీ కనిపించలేదు. ఇంత వరకూ రాని బస్సు సరిగ్గా రసపట్టులో వున్నప్పుడు కొంపలు మునిగినట్టు రావడం మూర్తికి చిరాకుని రప్పించింది.

అయిపోతున్న సిగరెట్‌ని ఆఖరు దమ్ము గట్టిగా పీల్చేడు. పీల్చి, బయటకి విసిరేద్దామనుకున్న పీకని, విసిరేయాలని పించలేదు. మరో సిగరెట్‌ని దాంతో ముట్టించే వరకూ మనసొప్పిందికాదు.

బస్సులో అరగంటపైగా ప్రయాణం చేస్తేగాని కంపెనీ రాదు. కంపెనీ కొస్తేగాని - నెలాఖరుకి జీతం రాదు. జీతం రాకపోతే బతకలేనిబతుకులు. బానిసబతుకులు.

అవును. బానిస బతుకులే. అప్పుడు బానిసలను గొలుసులతో బంధించి పని చేయించుకునేవారు. ఇప్పుడు కనిపించని గొలుసులతో, ఇంకేవేవో మాయదారి గొలుసులతో బంధించి పని చేయించుకుంటున్నారు. ఇది కంపెనీ బస్సు కాదు— బానిసల బస్సు. ప్రిజనర్స్ వ్యాన్! ఓ ఎనిమిది గంటలుపనిచేయించుకొని, 'మళ్ళీ రేపు కలుద్దాం - రేపు పని చేయడానికి కావల్సిన శక్తి సమకూర్చుకో. విశ్రాంతి తీసుకో' అన్నట్టు సాయంత్రం ఇంటి దగ్గర పడేస్తాయి బస్సులు. మళ్ళీ జైలుకి తెల్లారి వచ్చి మోసుకుపోతాయి!

బస్సు దిగేడు మూర్తి.

బస్ దిగిన వెంటనే క్యాంటీన్‌కిపరుగు. చెత్త టిఫిన్ తినడం. టీ అనుకొని వేడి నీళ్ళు తాగడం!

టీ తాగేక వక్కపొడి.

వక్కపొడి వేసుకోగానే సిగరెట్.... ఒకదాని కొకటి లింకు!

క్యాంటీన్‌లో కొత్త సిగరెట్ పెట్టె కొన్నాడు. వక్కపొడి పొట్లాలు ఎన్ని వస్తే అన్ని కొనేశాడు-జేబులో చిల్లరంతా వెదికి.

* * *

సాయంత్రం నాలుగ్గంటలు కాడానికింకా పది నిమిషాలుంది.

మూర్తి అర్జెంటు ఫైలు ముందేసుకొని పని చేస్తున్నాడు. టెక్నికల్ రికమెండేషన్సు ఫైలు పర్చేజ్ డిపార్టుమెంటుకి పంపించేయాలి— ఆఫీసరు ఆర్డరు. అందుకు లెటరు డ్రాప్టు చేస్తున్నాడు.... బుర్ర సరిగాపనిచేయడం లేదు. ఏవిఁటే విఁటో రాస్తున్నాడు. రెండు మూడు కాగితాలు ఖరాబుచేసి—చింపేసి, చెత్తబుట్టలోకి విసిరేసాడు. కుర్చీ విసురుగా వెనక్కి జరిపి, సీటులోంచి లేచేడు.

సిగరెట్ పెట్టె, అగ్గిపెట్టె పట్టుకొని టాయిలెట్ కి దారి తీసేడు.

ఆఫీసులో సిగరెట్ కాల్చడం గొప్ప ఇబ్బంది, పెద్ద న్యూసెన్సు. కంపెనీ రూలు ప్రకారం ఆఫీసులో, వర్కింగ్ అవర్స్‌లో సిగరెట్లు కాల్చకూడదు. అయితే మూర్తి కాల్చకపోడం రూలుకి జడిసికాదు— ఆఫీసర్‌కి జడిసి. దొడ్లో ఇలా దొంగలా కాల్చడం ఇష్టంలేని పనే. కాని ఏం చేయడం?

టాయిలెట్‌లో — సిగరెట్ ముట్టిద్దామని పెట్టె తీశాడు.

చూస్తే యింకేముంది? ఖాళీ పెట్టె!

సూట్‌కేస్‌లో పదితులాల బంగారం పోయినట్టు డీలా పడిపోయేడు.

తనకిది ఆశ్చర్యంగావుంది! మాయగా


## "యువరాజు" వ్యాస రచన పోటీ విజేతలు

★ ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఆవుల సాంబశివరావు గారి అధ్యక్షతలో బహుమతులు నిర్ణయించబడిన "'యువరాజు'లో శివరాం మనస్తత్వ సమీక్ష" వ్యాస రచన పోటీలో మొదటి 4 బహుమతులు పొందిన వారి పేర్లు....

1. 1st Prize Rs. 1,000/- శ్రీ గంధం శేషేంద్రరావు, B.A., క్లర్క్, డిగ్రీ కాలేజి, అత్తిలి, పశ్చిమగోదావరిజిల్లా.
2. 2nd Prize Rs. 700/- శ్రీ B. వెంకటరావు, D/No. 7-2-23., పరశురామయ్య వీధి, కొత్తపేట, విజయవాడ-1
3. 3rd Prize Rs. 500/- శ్రీ తల్పూరు నాగభూషణం, శ్రీ వెంకటేశ్వరా థియేటర్ లైన్, నాయుడుపేట, నెల్లూరుజిల్లా
4. 4th Prize Rs. 300/- శ్రీమతి D. ప్రభావతి, B.Com., B/717, గవర్నమెంట్ జూనియర్ కాలేజి సమీపాన, హిల్ కాలనీ, నాగార్జునసాగర్, నల్గొండ జిల్లా.

★★★ రు. 50/– చొప్పున ప్రత్యేక బహుమతులు పొందిన 50 మంది పేర్లు, పూర్తి అడ్రస్‌లు "వనితా జ్యోతి" నవంబర్ 1981 సంచికలో ప్రచురితమయ్యాయి. మొత్తం 54 మంది బహుమతి విజేతల పూర్తి లిస్ట్ (వారి సంపూర్ణమైన అడ్రస్‌లతో సహా) మా దగ్గర సైక్లో స్టయిల్ చేయబడి వుంది. ఆ List కావాలని ఎవరు వ్రాసినా వారికి వెంటనే పంపిస్తాము.

**Varalakshmi Publications,** MADRAS—600 017.

## మల్లెపందిరి

### అదృష్టం కలిసిరావాలి

రసవంతమై, అలంకార చమత్కారం కలిగి చక్కని పదాలు గలిగి, చక్కని వర్ణాలతో నిర్మితమైన మూర్తిగల ఆర్యా శ్లోకం రచించాలంటే అదృష్టం కలిసిరావాలి.

సరసా సాలంకారా సుపదన్యాసా సువర్ణమయమూర్తిః
ఆర్యా తథైవ భార్యా న లభ్యతే పుణ్యహీనేన॥

సరసురాలూ, అలంకారాలు పెట్టుకున్నదీ, చక్కని నడక తీరు కలిగినదీ, బంగారు చాయగలదీ అయిన భార్య లభించాలన్నా అదృష్టం కలిసిరావలసిందే.

—సౌభరి

వుంది ! అద్భుతంగా వుంది!

పొద్దున్నేకదా కొత్తపెట్టె కొన్నాడు క్యాంటీన్‌లో ! మరి ఒక్క సిగరెట్ కూడా కనబడదేమిటి ?

పెట్టె కొన్నాక యెన్నిసార్లు సిగరెట్ ముట్టించిందీ గుర్తు చేసుకున్నాడు. 10 గంటలకి టీతో సిగరెట్. మధ్యాహ్నం లంచ్ అయేక సిగరెట్ ! మూడుగంటల టీ బ్రేక్. అప్పుడొక సిగరెట్ ! అంతే గుర్తుంది. మిగిలిన ఏడు సిగరెట్లు ఎప్పుడు వూదేశాడో తనకే తెలీదు ! ఒక్క సిగరెట్ కూడా యెవరికీ ఎరువూ, అరువూ యివ్వలేదనే సంగతి బాగా గుర్తు.

గొంతు గురగుర లాడితే సిగరెట్. చిరాకు, చికాకుకల్గితే సిగరెట్. సరదాగా, సంతోషంగా వున్నప్పుడూ సిగరెట్ ! ఆఫీసర్ దగ్గర దొబ్బులుకాస్తే.... సిగరెట్ ! ఎప్పుడెప్పుడు ఎన్నెన్ని సిగరెట్లు తాగాడనేది గుర్తులేకపోయినా– పది సిగరెట్లు తనే మతాబుల్లా కాల్చేసి వుంటాడనేది గ్రహించక తప్పలేదు.

కొన్ని గంటల్లో పది సిగరెట్లు తాగేశాననే బాధకన్నా- అయ్యో ఇప్పుడొక సిగరెట్టయినా లేదే– అనే బాధ కల్గింది. కల్గడంకాదు తీవ్రమయింది. గొంతు గురగుర లాడుతోంది, మనసు పీకు పీకుగా వుంది. తాగాలి ఎలాగైనాసిగరెట్ !

టైము చూసుకున్నాడు నాలుగయింది. మరో అరగంటలో కంపెనీ సైరన్ కొట్టేస్తుంది. ఇంటికెళ్ళిపోయి సిగరెట్ కొనుక్కోవచ్చు. కానిఅరగంట ఆగడం అంటే ఆరుగంటల్లా వుంది తనకి. డిపార్టు మెంట్‌లోసిగరెట్లు కాల్చేవాళ్ళు తక్కువే. ముగ్గురో, నల్గురో వున్నారు. వాళ్ళని అడిగేడు. వాళ్ళు నిజంగా లేకనో వున్నది ఇచ్చేస్తే మన కెలాగనో 'సారీ' అనేశారు.

"సరే, ఆగిపోదాం. ఎంత ఒక అరగంట" అనేదానికి సిద్ధపడనంటోంది మనసు.

ఎప్పుడూ ఈ పరిస్థితి రాలేదు మూర్తికి. ఎలాగోలా దొరికేది. ఎవరో ఒకరు ఇచ్చేవారు.

కింద ఫ్లోర్‌లో సిగరెట్లు తాగేవాళ్ళు వున్నారనేది తనకి తెలుసు. అయితే వాళ్ళు పరిచయస్థులు కారు. కాకపోతేనేం ! సిగరెట్ అడిగితే అర్థం చేసుకొని ఇస్తారు ఈ తిప్పలు వాడూ ఒకప్పుడు అనుభవించే వుంటాడు కదా !

అడగడానికి బిడియంగా వున్నా ఒకతన్ని అడిగేడు. అతను 'లేవు' అని చెప్పడానికి తెగ బాధపడ్డాడు. ఇంకొకతన్ని అడిగితే సిగరెట్లు మానేశాను అన్నాడు.

'సిగరెట్లు మానేశాను' అన్నమాట చాలా మంది నోట విన్నాడు. తర్వాత ఆ నోట్లోనే సిగరెట్లు వెలగడం కూడా చూసేడు. 'సిగరెట్లు మానేశాను' అనే ఆసామి వాళ్ళ మెసెంజరు దగ్గర కెళ్ళమని చెప్పేడు. అయితే అతను తాగేవి చార్మినార్ సిగరెట్లని చెప్పాడు.

ఏ రాయి అయితేనేం పళ్ళూడగొట్టుకోడానికి ! ఎదుటివాడు ఫోర్తుక్లాసు లేబరైనా, ఇస్తే ఛార్మినార్ అయినా– అదో దివ్య ప్రసాదం. అతనో దివ్యుడు కాకమానడు మూర్తికి.

ఆ మెసంజరుకి దివ్యుడనిపించుకొనే భాగ్యం లేదులావుంది–బ్రాండు చార్మినార్‌నుంచి చుట్టలకి దిగిపోయేను సార్ అన్నాడు. కావలిస్తే చుట్ట యిస్తానన్నాడు. చుట్టని చూపించగానే పరుగున వచ్చేశాడు మూర్తి.

ఇంకా యిరవై నిమిషాలుంది.

సీటుకి వెళ్ళబుద్ధి కాలేదు.

సిగరెట్ తాగాలి, వెళ్ళాలి. బస్. అంతే!

గబగబా ఆఫీసులోంచి బయటకి పడిచేడు.

ఆఫీసునుంచి రోడ్డుమీదున్న కిళ్ళీకొట్టు చేరాలంటే పడుతుంది. అయిదు నిమిషాలు వెళ్తున్నది సిగరెట్ పనిమీద కాబట్టి అయిదు నిమిషాలేమిటి, అరవై నిమిషాలైన స్పేర్ చేయగలడు. అరవై మైళ్ళయినా నడిచేయగలడు.

అంతేగాని, సిగరెట్ తర్వాత కొనుక్కోవచ్చులే అని యిరవై నిమిషాలు ఆగలేడు.

అంటే ఇంత పెద్దమనిషి చిన్నసిగరెట్ పీకకి బానిస !

అలా అనుకోవడం ఇష్టం లేదు మూర్తికి.

సిగరెట్ అనేది అల్లావుద్దీన్ అద్భుత దీపం ! దీపం రుద్దితే తీరే కోరికలన్నీ– సిగరెట్ తాగితే తీరిపోతాయి ! ఒక్క దమ్ము ఈజ్ ఈక్వెల్ టూ వేయేనుగుల బలమ్ ! అంతేకాదు గుండెల్లోకి గుప్పెడు పొగను పంపి, గుండెల్లో కలవరపెడుతున్న సమస్యలూ, ఆందోళనలూ, బాధలూ బరువులూ, చికాకులూ, చింతలూ వగైరాలను వుక్కిరిబిక్కిరి చేయించి, ధ్వంసంచేసి నాసిక రంధ్రాలగుండా, నోటి ద్వారా పారద్రోలి– తృప్తిగా నిట్టూర్చవచ్చు. గుండె ప్రక్షాళనమై తేలికపడుతుంది.

కిళ్ళీబడ్డీ చేరేడు మూర్తి. పది రూపాయల నోటిచ్చి రెడ్ విల్స్ ఇమ్మన్నాడు.

"లేవండి."

"పోనీ విల్స్ ఫ్లాక్."

"లేవండి."

"మరేమున్నాయయ్యా బాబూ ! పోనీ గోల్డుఫ్లాక్. బర్కిలీ...."

"అవేవీ లేవండి"

"మరేముందయ్యా !"

"క్యాప్‌స్టెన్."

"సరే. ఇవ్వు" అన్నాడు చిరాగ్గామూర్తి.

సరేనని, ఇవ్వలేదు బడ్డీవాడు పది రూపాయలనోటు తిరిగి ఇచ్చేస్తూ- "మరో నోటు ఇవ్వండి- చెల్లదు" అన్నాడు.

"ఎందుకు చెల్లదూ ?"

నోటుని చేతిలోకి తీసికొని చూపించేడు బడ్డీవాడు.

రెండు ముక్కలుగా చీలిపోయిన నోటుని జాగర్తగా సెలోటేప్‌తో అంటించి

ఎవరో జనం మీదికి వదిలేశారు. అది మూర్తి గుర్తించలేనిది బడ్డీవాడు గుర్తించేడు. గుర్తించి తిరస్కరించేడు.

పది రూపాయల నోటు దగ్గర మోస పోయేను అనే బాధకన్నా - సిగరెట్ దొరకని బాధ అమితమై గుండెల్ని కోసేస్తోంది గొంతుని నొక్కేస్తోంది.

జేబులో మరిక డబ్బులు లేవు. ఉదయం క్యాంటీన్‌లో వున్న చిల్లర పైసలతో వక్కపొట్లాలు కొనేశాడు. పది పైసలు కూడా లేదిపుడు!

ఎలా మరి!

చుట్టూ చూశేడు- తెల్సినవాళ్ళు యెవరైన కనబడతారేమోనని!

అవునుమరి, మనకి అవసరమైనపుడు తెల్సినవాళ్ళు వెంటనే కనిపించేయాలి. కనిపించి వెన్వెంటనే సాయం చేసేయాలి!

ఎవరూ కనిపించలేదు

బడ్డీవాడినే తర్వాత డబ్బులిస్తాను, సిగరెట్ పెట్టె యివ్వమన్నాడు.

అలా అడిగినపుడు కంఠం వణికింది. ఎందుకో తాగుబోతు గార్డు గుర్తుకొచ్చేడు.

"మీరెవరో నాకు తెల్దండి. అయినా అప్పులేదండి" అన్నాడు బడ్డీవాడు.

తను యిదిగో, ఎదురుగా వుండే కంపెనీలో పనిచేస్తున్నానని తనపేరు, వాడికి తెలుస్తాయేమోనని మరికొందరిపేర్లు బడ్డీవాడికి చెప్పినా వినిపించుకోలేదువాడు.

"ఆమాత్రం నమ్మకం లేకపోతే ఎలాగయ్యా.... తర్వాత ఇస్తానన్నా కదా.... పోనీ ఒక్క సిగరెటియ్యి— కావలిస్తే అంచాకి ఈ పది రూపాయల నోటు వుంచుకో"

గార్డు గుర్తుకొచ్చేడు మూర్తికి మళ్ళీ!

"ఎందుకండీ చెల్లనిది. నేనేటి చేసుకుంటాను" అని ఒక్క సిగరెట్ కూడా ఇవ్వననేశాడు బడ్డీవాడు.

మూర్తికి ఏడుపొచ్చినట్టయింది.

చేతికున్న ఉంగరం ఇచ్చి-'ఇప్పుడైనా ఇస్తావా సిగరెట్' అందామనుకున్నాడు.

కాని 'ఛీ' అనిపించింది.

మూర్తిపై మూర్తికే అసహ్యంవేసింది.

ఆఫీసుకి తిరుగుముఖం పట్టేడు.

పనిచేయాల్సిన టైములో సిగరెట్ కోసం ఇలా దొబ్బుకొచ్చేయవచ్చా?

సిగరెట్ కోసం ఇంత వేట! ఇంత తపన!

తనకీ, ఆ గార్డుకీ తేడా ఏవిఁటీ?

మద్యంకి బానిసైన వాడిని నీచంగా చూస్తారు. లేకుంటే జాలిపడ్తారు. ఏదో రకంగా ఏవగించుకుంటారు. కాని సిగరెట్ తాగినవాడిని అలా చూడరు. ఎందుచేత?

రెండూ త్రాగుడుకి సంబంధించినవే. హెచ్చు, తగ్గులు వుండొచ్చుగాని రెండూ శరీరానికి హాని కల్గించేటటువంటివే.

మందు ఇచ్చే కిక్కు తాగినవాడి మీదే గాక- ఎదుటివారిపై కూడా ఏక్టు చేస్తుంది. ఆ వాసన, ఆ ప్రవర్తన.... జుగుప్స అసహ్యం, భయం కల్గిస్తుంది. సిగరెట్ పొగ.... ఎదుటివారిని ఇబ్బందిపెట్టినా.... అది పెద లెక్కలోకి రాదు. పైగా అదో షోకు! అదో ఫాషన్!

సిగరెట్‌కోసం తను ఒక అరగంట ఆగలేకపోయేడే! తనకెంతో కంట్రోలింగ్ కెపాసిటీ వుందనుకున్నాడు. ఇదన్నమాట తన కంట్రోలింగ్!

వ్యసనంలోవున్న బలహీనత తనకిపుడు స్పష్టంగా గోచరిస్తోంది. అది ఎంత పవరుపుల్లో తెలుస్తోంది. బడ్డీవాడితో ఒక సిగరెట్‌కోసం కక్కుర్తిగా ప్రవర్తించిన తీరు తల్చుకుంటే.... ఎందులోనైనా దూకి చావాలనిపిస్తోంది.

సిగరెట్‌పై పరమ అసహ్యం కల్గుతోంది.

ఆఫీసుకెళ్ళగానే— ఫ్రెండొకడు సంపాదించి తెచ్చేడు సిగరెట్.

"నో, థాంక్స్!"

పుచ్చుకోలేదు మూర్తి. పది రూపాయలు మాత్రం అప్పు పుచ్చుకున్నాడు.

ప్రిజనర్స్ వ్యాను మూర్తిని మోసుకు తీసుకు వచ్చి తన స్టేజీలో పడేసింది.

ఇంటికేసి నడుస్తున్న మూర్తికి— తాగుబోతు గార్డు కనిపించేడు. అతన్ని చూడగానే గుండె ద్రవించి పోయింది. ఉదయం ఏడిపించిన స్టూడెంట్స్ చివరికి రూపాయి కూడా ఇచ్చి వుండరు.

గార్డు భుజంపై చేయి వేసి, సారా దుకాణంలోకి తీసుకువెళ్ళేడు మూర్తి మందు తాగడు. అక్కడికి అడుగు పెట్టడమంటేనే భయం. ఇపుడా భయం లేదు!

గార్డుకి వందగ్రాముల సారా పోయించి 'చాలా' అనడిగేడు.

గార్డు మొగమాటపడ్తుంటే-మరో వంద గ్రాములు పోయించేడు.

*          *          *

మూర్తి ఇంటికి చేరగానే శ్రీమతి గ్లాసుతో టీ ఇచ్చింది.

మూర్తి డ్యూటీనుంచి ఇంటికి రాగానే ఆమెచేసే మొదటి పని అది.

టీ తాగకుండా టేబుల్‌పై పెట్టాడు మూర్తి.

టీ తాగేక వక్కపొడి

వక్కపొడి నవుల్తూ సిగరెట్.... ఒకదాని కొకటి లింకు!

"నాకు టీ వద్దు. మంచినీళ్ళియ్యి. టీ. వక్కపొడి. సిగరెట్ అన్నీ ఈ క్షణం నుంచి మానేశాను"

శ్రీమతిగారు ఆశ్చర్యపోయేరు! ఐతే ఆమెకి తెల్సు శ్రీవారిది మాటంటే మాటే. మాటనుంచి తొణికిపోరు. తొలగిపోరు.

ఆ పంతం, పట్టు, అభిమానం ఆమెకి తెలీని విషయాలుకావు.


కాచిన టీ వేస్టయిపోడం ఆమె కిష్టం లేక.

"ఈ వేళ్టికి తీసేసుకోండి" అంది.

"చెప్తుంటే నీక్కాదూ!" చిరాకుపడ్డాడు మూర్తి.

చిరాకుపడగానే సిగరెట్ తాగాలనిపించింది!

దాంతో మూర్తి గుండెలు గుభేల్‌మన్నాయి!



వంట కుర్రాడొచ్చి వడ్డించానన్నాడు. ముగ్గురూ భోజనం చెయ్యటం ప్రారంభించారు.

"బావా! కోడి తేలును తింటుంది. అంటే ఆ విష కీటకం కోడి కడుపులో ప్రవేశించినట్లేగా. ఆ కోడి పలావ్ మనం తింటున్నాం. కాని మనిషికి ఆ విషం పని చెయ్యటంలేదు. ఎందుకని" అన్నాడు

